నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# సూర్యాపేట

గురువారం 26 అక్టోబర్ 2023 | THURSDAY, OCTOBER 26, 2023 | SURYAPET | పేజీలు : 12 PAGES



మునుగోడులో సిద్ధమైన ప్రజా ఆశీర్వాద సభావేదిక

## నేడు మునుగోడుకు
# సీఎం కేసీఆర్

### ప్రజా ఆశీర్వాద సభకు సర్వం సిద్ధం

**మధ్యాహ్నం 3 గంటలకు బహిరంగ సభ**

**స్వచ్ఛందంగా తరలివచ్చేందుకు జనం ఆసక్తి**

4లో..



మునుగోడు అభివృద్ధి ప్రదాత, బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ పర్యటనకు సర్వం సిద్ధమైంది. మునుగోడు కేంద్రంగా గురువారం జరుగనున్న బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ పాల్గొననున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు వనపర్తి నుంచి హెలికాప్టర్‌లో నేరుగా మునుగోడుకు చేరుకోనున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా నియోజకవర్గ ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రసంగించనున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఘన స్వాగతం పలుకడం కోసం ప్రజలు పెద్దఎత్తున స్వచ్ఛందంగా తరలివచ్చేందుకు సిద్ధమయ్యారు. ఇప్పటికే సభకు క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులు విస్తృతంగా ప్రచారం కల్పించడంతో విశేష స్పందన లభిస్తున్నది. ఆ మేరకు ఏర్పాట్లు కూడా పూర్తిస్థాయిలో చేశారు. సభ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రజలు పెద్దసంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.

*– నల్లగొండ ప్రతినిధి, అక్టోబర్ 25(నమస్తే తెలంగాణ)/మునుగోడు*



మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు

# గడప గడపకూ మ్యానిఫెస్టో..

**గెలిచేది మనమే... మిగిలినవి చేసేదీ మనమే**

**మ్యానిఫెస్టోనే బీఆర్ఎస్‌కు బ్రహ్మాస్త్రం**

**కేసీఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష**

"కాంగ్రెస్ హామీలు నీటి మూటలు... జనం మనల్నే నమ్ముతున్నారు
మ్యానిఫెస్టో అమలు మన ప్రయారిటీ..
డబ్బులు దండుకోవడం కాంగ్రెస్ ప్రయారిటీ"

మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

నియోజకవర్గ స్థాయి ముఖ్య నేతలతో సమావేశం

కాంగ్రెస్, బీజేపీ నుంచి పెద్దఎత్తున బీఆర్ఎస్‌లో చేరికలు

3లో..

